www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం । 14 । ఏప్రిల్ । 2026




# ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యం

- రోడ్డు భద్రతపై అప్రమత్తత అవసరం
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, అక్షిత బ్యూరో:**

ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యమని...రోడ్డు భద్రతపై ప్రజలు అప్రమత్తత అవసరమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోలి భాగంగా నిర్వహిస్తోన్న అరైవ్ – అలైవ్‌లో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల పంచాయతీ కార్యాలయంలో సోమవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి డీసీపీ రాజ మహేంద్ర నాయక్‌తో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మిగతా.. 2లో

# ప్రతి పయనం సురక్షిత గమ్యం చేరాలి

- రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామ,వార్డుల్లో రోడ్డు భద్రత కమిటీలు
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతలో ఎస్పీ నరసింహ

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

మనం చేసే ప్రతి ప్రయాణం సురక్షితంగా గమ్యం స్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ ఆకాంక్షించారు. అందుకోసం రోడ్డు ప్రమాదాలను




అరికట్టడం కోసం తెలంగాణ డిజిపి అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత ఉద్యమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.అందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా ప్రజలతో భాగస్వామ్యమై రోడ్డు భద్రత పట్ల విస్తృతంగా ప్రచారం సాగుతోందని వెల్లడించారు.రోడ్డు భద్రతపై వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో బాగంగా సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు స్థానిక మున్సిపల్ ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో బాధ్యతగా ఉంటామని ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మిగతా.. 2లో



# రైతులకు నష్టం వాటిల్లొద్దు

- కొనుగోళ్లు వేగిరం చేయాలి
- కేంద్రాల పర్యవేక్షణ అవశ్యం కలెక్టర్ చంద్ర శేఖర్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి:**

మండలాల ప్రత్యేక అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా రబి ధాన్యం సేకరణపై మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో అన్ని మండలాల్లో అధికారులు క్రమం తప్పకుండా ఫీల్డ్ విజిట్ చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని, ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులను ఇబ్బంది పెట్టే ఎవరిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. హాస్టల్ల తనిఖీలలో భాగంగా ఎంఎస్ఓలు ఆర్‌సీవోలు, ప్రిన్సిపాళ్ల ఆయా విభాగాల నుండి నివేదికలను త్వరగా సమర్పించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న కుక్కల సంఖ్యపై సమాచారం సేకరించాలని మిగతా.. 2లో



# రోడ్డు భద్రతతోనే మన కుటుంబాల భద్రత

- ప్రతి పౌరుడు రోడ్డు భద్రత
- నియమాలు పాటించాలి
- ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు ఈ నెల 13 నుండి 18 వరకు హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల పరిధిలో నిర్వహించబడుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై ప్రసంగిస్తూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్, రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి..**



మొబైల్ ఫోన్ వినియోగం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. శిరస్త్రాణం (హెల్మెట్), సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఖచ్చితంగా శిరస్త్రాణం ధరించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యంసేవించి వాహనం నడపకూడదు అని సూచించారు. అలాగే ఐఎస్ఐ ధృవీకరించిన హెల్మెట్ (శిరస్త్రాణం)లను మాత్రమే ఉపయోగించాలని, తద్వారా ప్రమాదాల సమయంలో తలకు పటిష్ట రక్షణ కల్పించి, ప్రాణ నష్టం తగ్గించవచ్చని వివరించారు. పాదచారులు కూడా జాగ్రత్తగా రోడ్లు దాటాలని, నిర్దేశిత జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించాలని చెప్పారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని స్పష్టం చేశారు.

అనంతరం డీసీపీలి మాట్లాడుతూ.. నేటి నుంచి ఈ నెల 18వ తేదీ వరకు అరైవ్-అలైవ్ కార్యక్రమ వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలోని (280) గ్రామ పంచాయతీల్లో రోడ్డు భద్రత గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి, సమావేశాలను చేపడుతున్నామని, అదే విధంగా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం, ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతాయుత ప్రవర్తనను అలవరచడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణ నష్టాన్ని నివారించడం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓ నూరుద్దీన్, ఇతర సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు, గ్రామ సర్పంచ్, పంచాయతీ, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పయనం సురక్షిత గమ్యం చేరాలి

**మొదటి పేజీ తరువాయి..**

ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు సంబంధించి ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోవద్దని, ప్రజల ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశ్యంతో అన్ని శాఖల సమన్వయంతో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో 2024 లో రోడ్డు ప్రమాదంలో 278 మంది చనిపోతే, 2025 లో ఆ సంఖ్యని 230కి తగ్గించినట్లు తెలిపారు. దేశంలో ప్రతి ఏటా ఒక లక్ష 50 వేల మందికి పైగా రోడ్డు ప్రమాదాల బారిన పడి చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో ప్రమాదాలు తగ్గించడానికి ప్రజల ప్రాణాలు కాపాడడానికి పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. సూర్యాపేట పట్టణంలో నివసిస్తున్న జనాభాకు 180 మంది పోలీసులతో నిరంతరం రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకోసం డ్రైవర్లకు పోలీసుల ఆధ్వర్యంలో 1500 మందికి పైగా డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, అద్దాలు,మందులు అందించినట్లు చెప్పారు. దాదాపు 99 శాతం మానవ తప్పిదాల వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని, అతివేగం, నిర్లక్ష్యంతో డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం,సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం,రాంగ్ రూట్లో వెళ్లడం వల్ల ప్రమాద ఎక్కువ సంభవిస్తున్నట్లు తెలిపారు.

### డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలి

డిఫెన్స్ డ్రైవింగ్ అంటే వెహికల్ కండిషన్ బాగుండాలి. ఇంజన్ కండిషన్ బాగుండాలి. బ్రేకులు పని చేస్తున్నాయో లేదో చూసుకోవాలని,మిర్రర్స్ ఉండాలి, జాగ్రత్తగా వాహనం నడపాలని అప్పుడే ప్రమాదాలు జరగకుండా ఉంటాయి.అందుకోసం ప్రతి వార్డులో కూడా వార్డు సేఫ్టీ



కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి. తొమ్మిది మందితో ఈ కమిటీలు వేసి ఇందులో ముగ్గురు మహిళలు ఉండాలి.ప్రతి కార్యాలయంలో నో హెల్మెట్ బోర్డులు పెట్టాలి.ఇప్పటికే ఎస్పీ కార్యాలయంలో ఈ నిబంధన అమలు చేస్తున్నామని ఎస్పీ స్పష్టం చేశారు. ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, డిఎస్పీ ప్రసన్న కుమార్, ఆర్టీసీ డీఎం ఊటుకూరి సునిత, మున్సిపల్ చైర్ పర్సన్ నివేదిత లక్షాది,పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి,వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,వార్డు కౌన్సిలర్లు స్థానిక ఎస్ఐ లు, వైద్యులు,విద్యార్థులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఆక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి.!

**-టి యు డబ్ల్యూ జే (ఐ జె యు) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి**

**-కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమావేశం**

**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** సంగారెడ్డి జిల్లాలో నూతనంగా ఏర్పడిన అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సోమవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల జారీపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో గురించి ఆరా తీశారు. టీయూడబ్ల్యూజేఐజేయు సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి , ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్ లు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బండారు యాదగిరి మాట్లాడుతూ అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో చాలా సంవత్సరాలుగా అర్హులైన వారు జర్నలిస్టులుగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంతో పాటు నియోజకవర్గ కేంద్రాలలో, మండలాల్లో అర్హులు చాలామంది ఉన్నారని చెప్పారు. వీరందరికీ కూడా సకాలంలో అక్రిడిటేషన్ కార్డులను జారీ చేస్తే బాగుంటుందని వివరించారు. జిల్లాలో ప్రింట్ మీడియాతో పాటు ఎలక్ట్రానిక్ మీడియాలో, ఉర్దూ, ఇంగ్లీష్ పత్రికలలో అనేకమంది నిత్యం వార్తలు రాస్తున్నారని చెప్పారు. ఇటీవల కాలంలో స్థానికంగా కూడా కొత్త పత్రికలను ఏర్పాటు చేశారని చెప్పారు. కేబుల్ టీవీలలో కూడా అనేక వార్తలు ప్రసారం అవుతున్నాయని అన్నారు. వీడియో గ్రాఫర్లు ఫోటోగ్రాఫర్లుగా చాలామంది వృత్తికి అంకితమై పని చేస్తున్నారని వివరించారు. జర్నలిజమే ప్రధాన వృత్తిగా స్వీకరించి అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం జర్నలిస్టులంతా దరఖాస్తులు చేసుకుంటున్నారని అన్నారు. వారందరికీ కూడా ప్రభుత్వం తరఫున లభించే గుర్తింపు కార్డుగా అక్రిడిటేషన్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఎంతమంది దరఖాస్తు చేశారు? ఇంకా ఎంత మంది దరఖాస్తు చేసే అవకాశం ఉన్నది?అని అడిగారు. జర్నలిజం కోసం అంకితమై పనిచేస్తున్న వారి పేర్లను ప్రతిపాదిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా



ఆమె సూచించారు. సంగారెడ్డి జిల్లా యూనియన్ తరపున తనను ప్రతిపాదించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే ఫైసల్ లకు బండారు యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్టుల హక్కుల కోసం సంక్షేమం కోసం తమ సంఘం నిరంతరం పాటుపడుతుందని ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. డిపిఆర్ఓ విజయలక్ష్మితో పాటు సభ్యులుగా నియమితులైన యోగానంద రెడ్డి, శ్రీధర్, వై ప్రభాకర్, జి.ప్రభాకర్, ఆరిఫ్, అక్రముద్దీన్, మురారి, సిద్ధిక్ అహ్మద్ పాల్గొన్నారు.

# రైతులకు నష్టం వాటిలొద్దు

**మొదటి పేజీ తరువాయి..**

ఫీమేల్, మేల్ కుక్కల వివ రాలను ప్రత్యేక ఫార్మాట్‌లో సేకరించి పంపాలని, గ్రామపంచాయతీ ద్వారా డిపివో, మున్సిపల్ కమిషనర్లకు పంపించాలని సూచించారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 13 నుండి 18 వరకు నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఏప్రిల్ 15 నుంచి కలెక్టరేట్ సిబ్బంది తప్పనిసరిగా హెల్మెట్ ధరించి కార్యాలయానికి రావాలని ఆదేశించారు. హెల్మెట్ లేకుండా వచ్చిన వారికి కార్యాలయంలో ప్రవేశం ఉండదని తెలిపారు.

కార్లలో వచ్చే వారు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని ఆదేశించారు.

జిల్లాలోని ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలల వద్ద రోడ్డు భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలల ముందు జీబ్రా క్రాసింగ్ లైన్లు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కూడళ్ల వద్ద జీబ్రా లైన్లు, ట్రాఫిక్ నిబంధనల సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ముఖ్యంగా ప్రమాదాలు జరిగే క్రిటికల్ పాయింట్ల వద్ద లైనింగ్ పనులు 3 నుంచి 4 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో 8 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అక్కడ వార్నింగ్ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ఈ పనిని ఒక నెలలో పూర్తి చేయాలని సూచించారు.

రోడ్డు భద్రతపై గ్రామ స్థాయిలో అవగాహన పెంపొందిం చేందుకు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని, వార్డ్ ఆఫీసర్ల ద్వారా వార్డ్ కమిటీలు ఏర్పాటు చేసి వాటి జాబితాను మున్సిపల్ కమిషనర్ కు గ్రామపంచాయతీ రోడ్ సేఫ్టీ కమిటీ డీపీఓ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు.

ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 71 ఇతర శాఖలకు 55 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు ఉన్నారు.

# తండా ప్రజలకు రేషన్ సౌకర్యం కల్పించాలి

**తాండా టూలో బస్తీ దవాఖానా ఏర్పాటు చేయాలి**

**కలెక్టరేట్ ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేత**






**మేడ్చల్, అక్షిత బ్యూరో :** సైబరాబాద్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ జోన్ దుండిగల్ సర్కిల్ సిఎంసి పరిధిలో దుండిగల్ తండా అభివృద్ధి కి అమడ దూరంలో ఉంది. ప్రజల సౌకర్యాలు కల్పించాలని, సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు, కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్వి వైస్ ప్రెసిడెంట్ కొర్రె ప్రవీణ్ నాయక్, అనంతరం ఆయన మాట్లాడుతూ,ప్రజలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బస్తీ దవాఖానా ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాంతం చుట్టూ ఉన్న పారిశ్రామిక యూనిట్లు విడుదల చేస్తున్న కాలుష్యంతో, ముఖ్యంగా రాత్రివేళల్లో గాలి నాణ్యత తీవ్రమైన స్థాయికి పడిపోతుం దన్నరు.దీనివల్ల శ్వాసకోశ సంబంధిత సమస్యలు, అలెర్జీలు మరియు ఇతర ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి.సుమారు 5,000 జనాభా ఉన్న ఈ తండాలో ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేకపోవడంతో,అత్యవసర వైద్య సేవల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. దీని వల్ల చికిత్స ఆలస్యం అవుతూ ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోంది.

ప్రస్తుతం తండాలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ భవనం మరియు మహిళా భవనాన్ని వినియోగించి బస్తీ దవాఖానాను తక్షణమే ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రాథమిక వైద్య సిబ్బంది, మందులు, అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి వస్తే ప్రజలకు ఎంతో ఉపశమనం లభిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.

ఈ నేపథ్యంలో గ్రామంలో బస్తీ దవాఖానా ఏర్పాటు, పారిశ్రామిక కాలుష్య ప్రభావంపై సర్వే, అవసరమైన వైద్య సేవల ఏర్పాటు వంటి చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు
# తప్పకుండా పాటించాలి

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి**

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కాజీపేట్ పోలీస్ స్టేషన్ లో " అరైవ్ అలైవ్ "కార్యక్రమంలో భాగంగా కాజీపేట చౌరస్తా నుండి సుమారు 100 బైక్‌లతో హెల్మెట్ యొక్క ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించడానికి ఫాతిమా జంక్షన్ వరకు ర్యాలీ తీయడం





జరిగింది. కార్యక్రమంలో కాజీపేట సీఐ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు అందరూ తప్పకుండా పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరలని,ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో అందరూ ట్రాఫిక్ నియమ నిబంధన పాటించాలని సూచించారు .మద్యం సేవించి వాహన నడపరాదని, వాహనంపై మోతాదుకు మించి ప్రయనించవద్దని, ట్రాఫిక్ నియమ నిబంధనలు నియమాలకే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని ముందుకు పోవాలని, బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లవన్ కుమార్, శివ, పోలీస్ సిబ్బంది, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరలు పంపిణీ

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:**
ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలు కాదు ప్రజల జీవితాల్లో మార్పు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యం..

మహబూబ్ నగర్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత మొట్ట మొదటిసారిగా ఏర్పాటు చేసిన వార్డ్ సభలో పాల్గొన మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి కార్పొరేటర్ కే. దేవి మెగ్య నాయక్ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 1వ డివిజన్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ భాగంగా వార్డ్ సభలో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం హామీలు. ఉచిత బస్, 200 యూనిట్స్ ఉచిత విద్యుత్, రేషన్ కార్డ్స్, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్య శ్రీ , వంటి పథకాలు అర్హులైన ప్రతి



లబ్ధిదారులకు అందిస్తుంది అని తెలిపారు.

99 రోజుల కార్యాచరణ ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అయి మహబూబ్ నగర్ కార్పొరేషన్ అభివృద్ధి కి సహకరించలి అని కోరారు అనంతరం ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ రామంజుల రెడ్డి, కార్పొరేటర్, వార్డ్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మహిళ మణులు ప్రభుత్వ అధికారులు, ప్రజలు భారీగా తరలివచ్చారు.

# పాలమూరు బిడ్డ ఉచిత టైలర్ సేవ..

**రెండు వందల డ్రెస్‌లు అనాథ ఆశ్రమలకు ఉచితంగా కుట్టిన టైలర్ జల్లి ఉదయ్ కుమార్**

**జడ్చర్ల, అక్షిత న్యూస్:** జడ్చర్ల పట్టణంలోని ఉదయ్ టైలరింగ్ ఇన్స్టిట్యూట్ వారు జల్లి ఉదయ్ కుమార్ గత రెండు సంవత్సరాల నుంచి తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులు లేని నిరుపేద దివ్యాంగుల పిల్లలకు సామాజిక సేవలో భాగంగా జీవన భృతిగానున్న కుట్టు మిషన్ తో జీవనం కొనసాగిస్తూ తన వంతు ఆర్థికంగా చేయలేనిది తన వృత్తి పరంగా నయ పైసా తీసుకోకుండా వందలకు పైగా అనాథ ఆశ్రమలకు ఉచితంగా బట్టలు కుట్టిస్తున్న విషయం సోషల్ మీడియా వాట్సాప్ ద్వారా స్పందించిన వస్త్రధాత నరసింహా ఆర్ట్ టిచర్ సామాజిక సేవ భావంతో టైలర్ ఉదయ్ కుమార్‌ను సంప్రదించి వస్త్ర దానం చేశారు.ఉదయ్ కుమార్ కుట్టిన దుస్తులను బాదేపల్లిలోని అనూరాగిని ఆశ్రమంలోని ఇరవై ఐదు మంది అనాథ పిల్లలు ఉన్న ఆశ్రమానికి ముఖ్య అతిథిగా రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్,హాజరయ్యారు వారి చేతుల మీదుగా దుస్తులను అందజేశారు.వారు మాట్లాడుతూ నేటి యువత రెడ్ మెడ్ తరం దుస్తులు ధరించడంతో కుట్టు మిషన్ దారులు జీవన మనుగడను కష్టకాలంతో జీవిస్తున్న తరుణంలో ఉదయ్ కుమార్ సేవ భావంతో తన వృత్తి ద్వారా అనాథ పిల్లలకు ఉచితంగా బట్టలు కుట్టి ఇవ్వడం చాలా అభినందనీయం అన్నారు.గౌరవ అతిథిగా జ్ఞాన వికాస భారతి ఫౌండర్ బ్రహ్మచారి హాజరయ్యారు వారు మాట్లాడుతూ గుంబి నిండా



ధాన్యం ఉన్న దానం చేయని నేటి సమాజంలో ఉదయ్ కుమార్ కూటికి గడవనీ నీరుపేద టైలర్ గొప్ప మానవీయ సేవతో అనాథ పిల్లలకు ఉచితంగా బట్టలు కుట్టి ఇవ్వడం చాలా గొప్ప సేవ కార్యక్రమం అన్నారు.రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్,జ్ఞాన వికాస భారతి ఫౌండర్ బ్రహ్మచారి టైలర్ ఉదయ్ కుమార్ ను వస్త్రధాత నరసింహ ను అభినందించారు.అనురాగణి నిర్వాహకులు మోహన్, దత్తు,గోపాల కృష్ణ, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్, జ్ఞాన వికాస భారతి కార్యదర్శి మల్లస్వామి, కోశాధికారి శ్రీనివాసులు జాయింట్ సెక్రెటరీ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# బీపీ మండల్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

**ఓబీసీలకు న్యాయం కోసం దేశ స్థాయిలో పోరాటం అవసరం**

**కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఓబీసీల హక్కులు చట్టబద్ధం చేస్తాం**

**ఓబీసీలకు ఇంకా పూర్తి స్థాయి న్యాయం జరగాల్సి ఉంది**

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** బీపీ మండల్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో గల బి.పి.మండల్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , బీపీ మండల్ సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. మండల్ కమిషన్ అమలు ద్వారా దేశవ్యాప్తంగా ఓబీసీ వర్గాలకు వచ్చిన మార్పులను గుర్తుచేశారు. ఇంకా ఓబీసీలకు పూర్తి స్థాయి న్యాయం జరగాల్సి ఉందని పేర్కొన్నారు. ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సంకల్పించిందని, తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ దిశగా కమిషన్లు ఏర్పాటు చేసి, అసెంబ్లీ ద్వారా చట్టపరమైన ప్రక్రియలను ప్రారంభించిన విషయాన్ని ఆయన వివరించారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ఈ ప్రక్రియను అడ్డుకుంటోందని విమర్శించారు. ఓబీసీలకు హక్కుగా రావాల్సిన వాటాను ఇప్పటివరకు చట్టబద్ధం చేయడంలో విఫలమైందని పేర్కొన్నారు. ఇది భిక్ష కాదని, ఓబిసిల హక్కు అని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజలు వ్యూహాత్మకంగా ఓటు వేసి తమ వాణిని ఢిల్లీకి వినిపించినట్లే, ఇప్పుడు కూడా ఓబీసీల హక్కుల కోసం దేశ స్థాయిలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం స్థానిక స్థాయి నాయకత్వం కాకుండా, పార్లమెంట్‌లో చట్టాలు చేసే అధికారాన్ని ఎవరికిస్తామో అది కీలకమని పేర్కొన్నారు. ఓటు ద్వారా సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటేనే ఓబీసీల లక్ష్యాలు నెరవేరుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశంలో ఓబీసీ వర్గాల్లో చైతన్యం పెరిగిందని, ఇది సరైన సమయమని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన విధానంతో ముందుకు వస్తోందని, దేశ స్థాయిలో అధికారం దక్కితే ఓబీసీల హక్కులను చట్టబద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర్ మేయర్ శ్రీమతి గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, జిల్లా గొర్ల కాపరులు సంఘం అధ్యక్షులు శాంతయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, అజ్మత్ అలి, శ్రీనివాస్ యాదవ్, రమేష్ యాదవ్, టంకర కృష్ణయ్య యాదవ్, నగర్ కార్పొరేటర్లు పెద్ద గొల్ల నర్సింహులు, రమేష్ రెడ్డి, జ్యోతి,ఉమర్ కొత్వాల్, అనుప ఆంజనేయులు నాయకులు రఘురామిరెడ్డి, లీడర్ రఘు, చందు యాదవ్, మోయిాజ్,తదితరులు హాజరయ్యారు.

# తల్లాడలో రోడ్డు భద్రతా వారోత్సవాలు

**పాల్గొన్న ప్రభుత్వ అధికారులు, ప్రజలు.**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా తల్లాడలో ప్రతిజ్ఞ చేసారు మండల అధికారులు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తల్లాడ తాహసిల్దార్ కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్ రాజు, తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి), ఆర్ఐ ఖాజా మోహినుద్దీన్, ఈవో కృష్ణారావు, హెడ్ కానిస్టేబుల్ చెన్నారావు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు.










# అన్ని వర్గాల ప్రజల కృషితోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం

### జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఐఏఎస్..

### ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం, రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్...

**జగిత్యాల, అక్షితబ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతా భావం పెంపొందించడం లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జగిత్యాల పట్టణంలోని పాతబస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నియమాలను పాటించక పోవడం వంటి అంశాలేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడిపి, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. చిన్న నిర్లక్ష్యాలే, పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనలు ఎన్నో కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తాయని హెచ్చరించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ చేపడుతున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రశంసనీయమని తెలిపారు. వాహనదారులు జాగ్రత్తగా, నియమ నిబంధనలు పాటిస్తూ ప్రయాణిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. రోడ్డు భద్రత ఒక్క పోలీస్ శాఖ బాధ్యత కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. "వేగం ప్రాణం తీస్తుంది" అనే విషయాన్ని గుర్తుంచుకుని అధిక వేగంతో ప్రయాణించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ రఘు చందర్, ఆర్టీఓ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, ఎస్.ఐ లు, మున్సిపల్ కౌన్సిలర్లు, సుమారు 300 మంది విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

# నేషనల్ హైవేస్ అంబులెన్స్ ప్రారంభం

### ప్రాణ రక్షణలో కీలక అడుగు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**జనగామ అక్షిత బ్యూరో:** 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ – అలైవ్" కింద రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా నేషనల్ హైవేస్ (యాదాద్రి – వరంగల్ ఎన్హెచ్ – 163) అధ్వర్యంలో ఆధునిక సదుపాయాలతో కూడిన నూతన అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో చేపట్టిన కార్యక్రమంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నూతన అంబులెన్స్ కు జెండా ఊపి ప్రారంభించారు. ఈ అంబులెన్స్ ద్వారా జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల సమయంలో గాయపడిన వారికి తక్షణమే అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వీలు కలుగుతుందని కలెక్టర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదాల సమయంలో "గోల్డెన్ అవర్" లో అందించే వైద్య సేవలు ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కొత్త అంబులెన్స్ ఆధునిక వైద్య పరికరాలతో సన్నద్ధంగా ఉండి, ప్రమాద బాధితులను సమీప ఆసుపత్రులకు వేగంగా తరలించేందుకు ఉపయోగపడుతుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఏఐ పీడీ భరద్వాజ్, ఆర్టీవో శ్రీనివాస్ గౌడ్, ఆర్టీఏ సభ్యులు చిలువేరు అభి గౌడ్, ఇతర సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు, పోలీసు, ఎన్హెచ్ఏఐ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం









**జగిత్యాల, అక్షితబ్యూరో:**

జగిత్యాల పట్టణంలోని నవ్య బాలిక జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ బోర్డు ఏప్రిల్ 12 ఆదివారం రోజున ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో స్థానిక పట్టణ నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు యంపిసి మొదటి సంవత్సరంలో 467/470 మార్కులతో ఓదెల శ్రీవర్ష రాష్ట్ర స్థాయి మూడవ ర్యాంకు, బైపిసి మొదటి సంవత్సరంలో ఏ.ప్రఖ్య 433/440 మార్కులతో మరియు యంపిసి రెండో సంవత్సరంలో బోరగల్ల హంసిక 990/1000, గుమ్ముల రోహిత్ 987/1000, బైపిసి రెండో సంవత్సరంలో సాంబారి హిమ వర్షిని 982/1000 రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్ మరియు కళాశాల అధ్యాపకులు అభినందించారు.



### ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 'అరైవ్ - అలైవ్' రోడ్డు భద్రత అవగాహన సదస్సు

### డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**కాజిపేట్, అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా, హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో 'అరైవ్ – అలైవ్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఛాహత్ బాజ్ పేయి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఇనగాల మాట్లాడుతూ రహదారి భద్రత పట్ల ప్రజల్లో, ముఖ్యంగా యువతలో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. "అరైవ్–అలైవ్" అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, ఇది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాల్సిన ఒక సామాజిక ఉద్యమం అని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగే 'బ్లాక్ స్పాట్స్' గుర్తించి, అక్కడ తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, విద్యార్థులు, యువత ఈ ప్రచారంలో చురుగ్గా పాల్గొని తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎన్ఆర్ఎస్ విద్యార్థుల ప్రతిభ

### ఇంగ్లీష్‌లో 100కు 100 మార్కులు సాధించిన విద్యార్థి

### విద్యార్థులను ఘనంగా సత్కరించిన చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి

**కోదాడ, అక్షిత ప్రతినిధి:** ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ పరీక్ష ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ఆర్ఎస్ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఫస్ట్ ఇయర్ లో వరుసగా 468, 467, 466, 465 మార్కులు సాధించి వరుస స్టేట్ ర్యాంకులు సాధించారు. కాలేజ్ కు చెందిన వేముల వెంకట విశాల్ 468 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించాడు. 467 మార్కులతో డి. చరిష్మా, ఎస్. విమలలు స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించాడు. వైష్ణవి 466, అంజనీ 465 లు మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో వీరు 432 మార్కులు సాధించాడు. సెకండ్ ఇయర్ లో అమృత సుధా వర్షిణి 988, లక్కం రక్షిత 987, ఎరబోలు శరణ్య 986 మార్కులు సాధించారు.



ఇంగ్లీష్ పేపర్‌లో 100 మార్కులు సాధించిన విద్యార్థి....

ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ పేపర్ లో కాలేజ్ కి చెందిన ఎస్. విమల 100కు 100 మార్కులు సాధించి రికార్డ్ సృష్టించింది. తొలిసారిగా ఇంగ్లీష్ పేపర్ లో 100 కు 100 మార్కులు సాధించడం తమ కాలేజ్ కు గర్వకారణమని ఈ సందర్భంగా కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. ఈ ఫలితాల మాదిరిగానే జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్ పరీక్షలలో జాతీయ స్థాయి ర్యాంకు లు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల రావు, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ, పీఆర్వో మల్లికార్జున రావులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నెక్కొండలో దెబ్బతిన్న చెక్ డ్యామ్‌ను పరిశీలించిన రైతులు, గ్రామస్థులు

**జడ్చర్ల అక్షిత న్యూస్:** నెక్కొండ మండల పరిధిలోని చెక్ డ్యామ్ తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో, ఈరోజు స్థానిక రైతులు మరియు గ్రామస్థులు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. కొంగలి శ్రీకాంత్ అడ్వొకేట్ చెక్ డ్యామ్ గోడలు బీటలు వారి, వరద నీటిలో కొట్టుకుపోయి నీరు వృథాగా పోతుండటంపై రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "చెక్ డ్యామ్ దెబ్బతినడం వల్ల సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని, భూగర్భ జలాలు కూడా తగ్గిపోతున్నాయని" ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కురిసిన వర్షాలకు లేదా నిర్మాణ లోపాల వల్ల ఈ డ్యామ్ దెబ్బతిన్నట్లు కనిపిస్తోందని, అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు:**

దెబ్బతిన్న చెక్ డ్యామ్ వాల్స్ (గోడలకు) వెంటనే మరమ్మతులు చేయాలి. నీటి నిల్వ సామర్థ్యం పెంచేలా పూడికతీత పనులు చేపట్టాలి. వర్షాకాలం ప్రారంభం కాకముందే యుద్ధప్రతిపాదికన చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో స్థానిక రైతు నాయకులు, గ్రామస్థులు మరియు సాగునీటి వినియోగదారులు అధిక పాల్గొన్నారు. త్వరలోనే సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు వినతి పత్రం అందజేస్తామని వారు తెలిపారు. కూడా స్పందించి వెంటన సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు..

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన నాంపల్లి ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

**- గురువుల మార్గదర్శకంతో అద్భుత ఫలితాలు**

**నాంపల్లి, అక్షిత న్యూస్:** ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తాను చాటారు. 1000 మార్కులకు గాను 981 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ కళాశాలకు చెందిన ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి కల్లెట్ల భరత్ మొదటి సంవత్సరంలో 125



మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 83 మంది ఉత్తీర్ణత సాధించి 66 శాతం ఫలితాలను సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 121 మంది విద్యార్థులకు గాను 106 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 88% ఫలితాలను నమోదు చేశారు.

**మట్టిలో మాణిక్యాలు జిల్లాలో ప్రథమ స్థానం**

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రతిభలో కొదవలేదని మట్టిలో మాణిక్యాలు అని నిరూపించారు. నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆదివారం వెలువడిన ఫలితాలలో 1000 మార్కులకు గాను ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగానికి చెందిన కల్లెట్ల భరత్ 981 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచాడు ఇదే విభాగానికి చెందిన కావలి సౌమ్య 978 గుర్రం బిందు భార్గవి 978 మార్కులు సాధించారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో కోరె సాయి చరణ్ 945 కొమ్ము శివ 940 సీఈసీ విభాగానికి చెందిన దండిగ రాకేష్ 844 జుట్టు రాఖి 738 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు.

**మొదటి సంవత్సరంలో..** మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీలో 470 మార్కులకు గాను సాదియా సదాఫ్ 459 కె.చరణ్ గౌడ్ 458 శవ్వ కల్పన 456 బైపీసీలో 440 మార్కులకు గాను జె. శ్యామ్యూల్ తేజ 380 పంబాల పూజ 377 సీసీలో 500 మార్కులకు గాను ఎస్.కె నిషార్ 330 బొంత కిరణ్ కుమార్ 322 మార్కులు పొంది జిల్లాలో ఉత్తమ ఫలితాలను సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను నాంపల్లి కళాశాల ప్రిన్సిపాల్ గంధం మోహన్ రావు, కళాశాల అధ్యాపక అధ్యాపక ఇతర సిబ్బంది. అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన చిన్నారులకు సన్మానం

**- గ్రామ సర్పంచ్ అవురుచింతల రమేష్**



**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామంలో ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన గ్రామానికి చెందిన దరువుల నరసింహ కూతురు దరువుల పూజ షాబాద్ లోని సోషల్ వెల్ఫేర్ కాలేజ్ లో ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. ఆదివారం వెలువడిన ఫలితాల్లో 1000/986 మార్కులు సాధించి కాలేజ్ లోని రెండవ ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు. అలాగే శానమోని భూపాల్ కూతురు శానమోని నందిని అధిభట్ల లోని నారాయణ కాలేజ్ లో ఇంటర్ ఎంపీ సి మొదటి సంవత్సరం చదువుతుంది. నిన్న వెలువడిన ఫలితాల్లో 480/466 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే దుగ్గపురం సంతు కూతురు దుగ్గపురం అశ్విత షాబాద్ లోని సోషల్ వెల్ఫేర్ కాలేజ్ లో ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది ఈమెకు 1000/917 మార్కులు సాధించింది.అలాగే దరువుల కృష్ణయ్య కూతురు దరువుల మౌన శ్రీ మహేశ్వరం లోని సోషల్ వెల్ఫేర్ కాలేజ్ లో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతుంది.ఈమెకు 470/450 మార్కులు సాధించింది. అలాగే దరువుల నరసింహ కూతురు దరువుల శ్రీజ షాబాద్ లోని ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతుంది ఈమెకు 470/447 మార్కులు సాధించింది. అలాగే అల్వాల రాఘవేందర్ కూతురు అల్వాల హిందూ శ్రీ వెల్దండ లోని మోడల్ కాలేజ్ లో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతుంది ఈమెకు 470/442 మార్కులు సాధించింది. వీళ్ల పై గ్రామ ప్రజలు స్నేహితులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలాగే గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అలాగే ఇంత మంది మన గ్రామంలో ఉత్తమ ప్రతిభ కనబరచడం ఇదే మొదటిసారి అన్నారు.అనంతరం గ్రామ సర్పంచ్ వీరికి గ్రామ పంచాయతీ దగ్గరకు పిలిపించి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ముందుగా మీ అద్భుతమైన విజయాలకు అభినందనలు తెలుపుతూ కష్టపడి చదవడం ప్రశాంతంగా ఉండటం ఆత్మవిశ్వాసం వంటి వీటిపై దృష్టి సారిస్తూ ప్రోత్సాహకరమైన ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంటూ నిన్ను నువ్వు నమ్ముకో నువ్వు ఉన్నత శిఖరాలకు చేరుకుంటావు.అప్పుడు మీ విజయాలు భవిష్యత్తు సామర్థ్యాన్ని ప్రతిబింబించేలా ఉత్తేజకరమైన సాహసంలో నాంది కావాలని ఎదురుచూస్తుంటాయి.అప్పుడు మీకు తగిన ఫలితం లభిస్తుంది. మీ కృషి మరియు పట్టుదల అద్భుతమైన ఫలితాలను ఇచ్చింది. మీ విజయానికి ఉజ్వల భవిష్యత్తుకు శు భాకాంక్షలు మీ కృషి మరియు అంకిత భావం నిజంగా ఫలించాయి. మీరు భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుధాకర్ రెడ్డివార్డు మెంబర్ తిప్పిరెడ్డి ప్రభావతి గ్రామ పెద్దలు తిరుమణి విష్ణు గౌడ్ తిరుమణి నరేందర్ గౌడ్ తిక్కల మల్లయ్య శానమోని పర్వతాలు దరువుల రాజు దరువుల నవీన్ దరువుల మల్లేష్ దరువుల నరేష్ దుగ్గపురం మహేష్ మహిళా సంఘం అధ్యక్షురాలు శశికళ రమాదేవి విద్యార్థుల తల్లిదండ్రులు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

**మాజీ ఎంపీటీసీ జి.శ్రీనివాస మూర్తి**

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ కటిక నిరుపెదరికంలో ఉండి వైద్య ఖర్చులకు నోచుకోలేక బాధపడుతున్న వారికి అండగా నిలిచిన స్థానిక శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణరెడ్డి సహకారంతో వెల్జాల్ గ్రామానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు చేయించిన కాంగ్రెస్ నాయకులు జి శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో వైద్య ఖర్చులకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.సీఎం సహాయ నిధి లబ్ధి దారురాలు రోళ్ల వెంకటమ్మ (అల్వాల్) 38000-00 రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందిస్తున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి.వెంకట్ రెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాసమూర్తి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మంజూరు చేయించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి మరియు



వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు లబ్ది దారులు కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్‌లు బి.నర్సింలు, ఏం.ఏ. అజీజ్ నాయకులు లకు మల్ల మల్లేష్, వద్దే రాజు, ఏ శ్రీకాంత్ గౌడ్ దుబ్బ నరేష్, పులిజాల విష్ణు , ఆఫ్తాబ్ తది తరులు పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన రేస్ కళాశాల విద్యార్థులు

**విద్యార్థుల క్రమశిక్షణ పట్టుదలతోనే విజయాలు**

**విద్యార్థులకు అభినందనలు తెలిపిన**

**రేస్ కళాశాల చైర్మన్ బాణాల వసంత రెడ్డి**

**కోదాడ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో కోదాడ రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాలకు చెందిన రెడ్డి శ్రీ తేజన్య ఎంపీసీ విభాగంలో 470కి 468 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి ర్యాంకు పొందగా, సిహెచ్ యామిని 467 మార్కులతో ద్వితీయ ర్యాంకు సాధించారు.

అలాగే ఎన్. మౌనిక, జి. భవ్య శ్రీ, ఆర్. శ్రీనిజా రెడ్డి, జైనబ్‌లు 466 మార్కులు సాధించి ప్రతిభ చాటారు.




ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బాణాల వసంత రెడ్డి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మరియు అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదల, కఠోర శ్రమ వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు.

విద్యార్థుల విజయానికి తోడ్పడిన అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY







# తర్మికల్‌లో "అరైవ్ అలైవ్" కార్యక్రమానికి శ్రీకారం

**రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం**

**అరైవ్ అలైవ్‌పై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు ప్రారంభం**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు భద్రత సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తోన్న అరైవ్ – అలైవ్ లో భాగం గా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా కల్వకుర్తి మండలం తర్మికల్ గ్రామపంచాయతీలో సోమవారం "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని సోమవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై, గ్రామ సర్పంచ్ వరలక్ష్మి స్వంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు గ్రామ భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణలో సాంకేతిక పరిజ్ఞానం పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల 18వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలు మరియు మున్సిపాలిటీలలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల భద్రత, సంక్షేమమే లక్ష్యంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో సర్పంచులు, యువత, అధికారులు కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణలో చురుకైన పాత్ర పోషించాలని అన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా గ్రామాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న ప్రమాదాలు కుటుంబాలను ఆర్థికంగా,మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు. పాదచారులు కూడా జాగ్రత్తగా రోడ్లు దాటాలని, నిర్దేశిత జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించాలని చెప్పారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని స్పష్టం చేశారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం, ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతాయుత ప్రవర్తనను అలవరచడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణ నష్టాన్ని నివారించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. గ్రామాల్లో ఆరోగ్యం, విద్యతో పాటు ప్రజల భద్రతకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, అదేవిధంగా గుడుంబా,గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించే గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడగల ప్రథమ చికిత్స, ముఖ్యంగా సిపిఆర్ నిర్వహణపై ప్రజలకు శిక్షణ ఇచ్చారు. కలెక్టర్ గ్రామంలోని బ్లాక్ స్పాట్ ప్రాంతాలను పరిశీలించి, వాహనదారులకు స్పష్టంగా రహదారి కనిపించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.జిల్లా పోలీస్ శాఖ నుండి ప్రమాదాల నివారణపై అరైవ్ అలైవ్ కార్యక్రమాలతో ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీవో చిన్న బాలు, గ్రామ సర్పంచి వరలక్ష్మి, కల్వకుర్తి డి.ఎస్.పి, సాయిరెడ్డి వెంకట్ రెడ్డి, తాహసిల్దార్ ఇబ్రహీం,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో రిషి విద్యార్థుల ప్రభంజనం

**ఎంపీసీ బైపీసీలో రికార్డు ఫలితాలు**

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో రిషి విద్యాసంస్థ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో రికార్డు స్థాయి ఫలితాలు నమోదు అయ్యాయి.

**ప్రథమ సంవత్సరం ఫలితాలు:**

ఎంపీసీ యు.వినయ్ కుమార్ గౌడ్ 468/470 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, వేణు మాధవ్ రెడ్డి 467 మార్కులు సాధించారు. జి. అంకిత్, జి. మాధురి, ఎ. కార్తీక్ రెడ్డి.. సృజన నలుగురు కూడా 467 మార్కులతో ప్రతిభ చాటారు. బైపిసి విభాగంలో కె. అక్షిత 438/440 మార్కులతో ప్రథమ స్థానాన్ని దక్కించుకోగా, సురేంద్ర చక్రవర్తి, అక్షిత, ఆయేషా జువా, సౌమ్య, అశ్లేష యాదవ్, కె. మీనాక్షి విద్యార్థులు 437 మార్కులతో టాప్ ర్యాంకులు సాధించారు.


**ద్వితీయ సంవత్సరం ఫలితాలు:**

ఎంపీసీ ఎం. భవాని 995/1000 మార్కులతో రికార్డు స్థాయి ఫలితం సాధించగా, మొహమ్మద్ అశ్వాక్ అహ్మద్ 992 మార్కులు, కోటేశ్వర్ 990 మార్కులు సాధించారు.

బైపిసి విభాగంలో అఫ్సా మోయిన్, పి.గాయత్రి ఇద్దరూ 994/1000 మార్కులతో అగ్రస్థానాన్ని పంచుకోగా, ఫారియా ఫాతిమా కదీర్ 993 మార్కులతో విశిష్ట ప్రతిభ కనబరిచారు.

**అభినందనలు వెల్లువ**

ఈ అద్భుత విజయాన్ని సాధించిన విద్యార్థులను సంస్థ యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు. సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విజయానికి తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల మార్గదర్శకం ప్రధాన కారణమని తెలిపారు. ఈ




సందర్భంగా కళాశాల అధిపతి వెంకటయ్య మాట్లాడుతూ, తమ కళాశాలలో కార్పొరేట్ స్థాయికి ఏమాత్రం తగ్గకుండా అత్యుత్తమ బోధన అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాలకు విద్యార్థులు వలస వెళ్లకుండా స్థానికంగానే నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ విద్యాసంస్థను స్థాపించినట్లు వెల్లడించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు....




# అంబేద్కర్ కన్న కలలు, ఆశయం నెరవేరాలి

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** నర్మెట్ట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. మనిష్ కుమార్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మేధావి మహనీయునీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అణగారిన వారికి రాజ్యాధికారం వచ్చినప్పుడే ఈ భారత దేశనికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు ఆయన రాసిన రాజ్యాంగంనికి ఒక్క విలువ ఉంటుందని రాజ్యాధికారం సాధించని జాతి యొక్క ఆశలు, ఆకాంక్షలు వారికి రాజ్యాధికారం చేజిక్కించుకున్నప్పుడే సాధ్యమవుతాయని అంబేద్కర్ అన్నారనీ మనిష్ కుమార్ పేర్కొన్నారు. అణగారిన వర్గాల వారిపై కొనసాగుతున్న అన్నిరకాల పీడనలు అంతరిస్తాయని అంబేద్కర్ బలంగా నమ్మారనీ దళితులు రాజకీయ ప్రాతినిధ్యాన్ని, వారి రాజకీయ ఆకాంక్షలను ప్రతిఫలించే 'షెడ్యూల్ కాస్ట్ ఫెడరేషన్', 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీ' ఏర్పాటు చేశారనీ. ఆ సంస్థలు ఆయన మరణానంతరం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా గా పరిణామం చెందడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వాలు ఒకవైపు అంబేద్కర్ వారసులను, ఆయన భావాల వెలుగులో ఒక బలమైన శక్తిగా ఎదుగుతున్న మేధావులను ఆయన ఆశయ రథాన్ని ముందుకు తీసుకెళ్తున్న కార్యకర్తలను హతమార్చి, మరోవైపు ఆయనకు జయంతి ఉత్సవాలను ఘనమైన క్రతువుగా నిర్వహించడం.వారి ద్వంద్వవైఖరి అన్నారు. దీనిలో అగ్రకుల రాజకీయ చాణక్యం దాగి ఉంది.

క్రమంగా అంబేద్కర్ భావజాల స్ఫూర్తి దళితులకు అందుతుంది. కాబట్టి వారు అగ్రకుల బూర్జువా పార్టీల ద్రోహాన్ని గ్రహించి, సంఘటిత మవ్వకుండా ప్రభుత్వాలు హఠాత్తుగా అంబేద్కర్ పాటపాడడం మొదలు పెట్టాయనేది సుస్పష్టం. అంబేద్కర్ ప్రకారం ప్రాచీనకాలంలో బుద్ధుని సామాజిక విప్లవాన్ని నిర్మూలించే క్రమంలో బ్రాహ్మణవాదులు బుద్ధుడిని విష్ణువు దశావతారాలలో ఒకటిగా కలుపుకున్న ప్రతీఘాత విప్లవం అచ్చం నేటి ప్రభుత్వాలు సన్నాయి నొక్కులవంటిదే దళితులైనా అగ్రకుల పార్టీలైన అంబేద్కర్ వ్యక్తి పూజ చెయ్యడం, ఆయన్ని విగ్రహ మాతృడిగా కుదించడం అనేది ఆయన భావాలకు పూర్తిగా విరుద్ధమైనది. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దమనకాండలు ఆపాలి. చైతన్యవంతులైన దళిత మేధావులను, యువతను దేశద్రోహులుగా ముద్రవేసి, వారిని బోనెక్కించడం మానాలి. అంబేద్కర్ భావాలకు తూట్లు పొడుస్తూ ఆయనకు పెద్ద పెద్ద విగ్రహాలు కట్టడం అనేది మన తెలుగుకవి అన్నట్టు 'చంపి గుడికట్టి పూజించే సంప్రదాయం'గానే భావించాలి. ఇటీవల దళితులు, స్త్రీలపై జరుగుతున్న అకృత్యాలు, అక్రమాలు రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా ఉండి, మళ్ళీ మనువాదాన్ని ప్రతిష్టించే విధంగా మారుతున్నాయి. రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలలో అడుగంటుతున్న ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తుందనీ పేర్కొన్నారు.

# లింగాల కేజీబీవీ విద్యార్థులు ఇంటర్లో ఉత్తీర్ణత

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** లింగాల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆదివారం తెలిపిన ఇంటర్ లో ఉత్తీర్ణులైన సెకండ్ ఇయర్ బైపిసి 14 మంది విద్యార్థులకు గాను 14 మంది ఉత్తీర్ణు అయ్యారు. సెకండ్ ఇయర్ ఎంపీసీ 11 మంది విద్యార్థులకు గాను తొమ్మిది మంది ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇయర్ బైపిసి 29 మంది విద్యార్థులకు గాను 28 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీ 26 మందికి గాను 14 మంది ఉత్తీర్ణులయ్యారు. కళాశాల టాపర్ గా కీర్తన, లోకేశ్వరి. నందిని .తేజ. నిలిచారు. ప్రతి ఒక్క విద్యార్థికి ఉపాధ్యాయ బృందం స్పెషల్ ఆఫీసర్ శారద, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుని పదవికి రాజీనామా

**వలిగొండ /అక్షిత న్యూస్:** వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతూ పార్టీకి సేవలు చేసినట్లు,కానీ కొన్ని నా వ్యక్తిగత కారణాల వల్ల పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. పార్టీకి పూర్తిస్థాయిలో సేవలు అందించేందుకు తను ప్రస్తుతం సిద్ధంగా లేనందున తను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.



# ఇంటర్ ఫలితాల్లో రెజొనెన్స్ విజయభేరి

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ప్రభుత్వం నిన్న విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకులతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు నిలిచారని రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్స్ ఆర్వి నాగేంద్రకుమార్ కె శ్రీధర్ రావు నిన్న మీడియా సమావేశంలో




వారు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయం సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం బోధనానుభవం కలిగిన మేనేజ్మెంట్ ఈ విజయానికి కారణమని తెలియజేసారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందాన్ని ఈ సంధర్భంగా అభినందించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం యంపిసి విభాగంలో మా విద్యార్థులు సాధించిన మార్కులు జె సాహితి 467/470, షేక్ మదార్ సాహెబ్ 467/470 షేక్ సుజాహత్ ఆయేషా 467/470, వి తేజశ్రీ 467/470 షేక్.జవేదానజీరా బేగం 466/470, ?. 0 466/470, 2.2 466/470 3. 466/470, 20.5 2 466/470, సిహెచ్ గణేష్ 466/470 అరూబా జైనాబ్ 466/470, 460కి పైగా 98 మంది విద్యార్థులు. 400 పైగామార్కులు సాధించిన విద్యార్థులు 419 మంది పైగా ఉండటం విశేషం.

ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో షేక్ ఉమ్మెసాల్మ 437/440, వి.జోషిక 437/440,

ఇంటర్ ద్వితీయ సంవత్సరం యంపిసి విభాగంలో మా విద్యార్థులు సాధించిన మార్కులు ఎం.మన్విత 994/1000, 992/1000, 992/1000 990/1000 990/1000,ఎ.వర్షిణి 990/1000, వీరితో పాటు 950 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 196 మంది పైగా ఉండటం విశేషం.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో మా విద్యార్థులు సాధించిన మార్కులు షేక్. తరున్నం 55 989/1000,3. 4 988/1000, 977/1000 977/1000 972/1000, మరియు 950 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 29 మంది.

ఇంతటి మంచి ఫలితాలు సాధించడానికి చక్కటి ప్రణాళికాబద్ధమైన బోధన వలన మాత్రమే ఇది సాధ్యమైనదని జాతీయ మరియు రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలలో సైతం అద్భుతమైన ఫలితాలని సాధిస్తూ ఒక విలక్షణమైన విద్యాక్షేత్రంగా వెలుగొందుతూ తన ప్రతిభను చాటు కుంటుందని రెజొనెన్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు ఆర్వి నాగేంద్రకుమార్ కె.శ్రీధర్రావులు తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్స్ ఆర్వి నాగేంద్ర కుమార్ కె శ్రీధర్ రావు ప్రిన్సిపాల్స్ వి.సతీష్ భాస్కర్ రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఖమ్మం నారాయణ జూనియర్ కళాశాల ప్రభంజనం

### -రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకు కైవసం





**ఖమ్మం/అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ విద్యాసంస్థ నారాయణ జూనియర్ కళాశాల అద్భుత విజయాన్ని నమోదు చేసింది. రాష్ట్ర స్థాయిలోనే ప్రథమ స్థానాన్ని (స్టేట్ ఫస్ట్ ర్యాంక్) కైవసం చేసుకొని జిల్లా కీర్తి పతాకాన్ని రాష్ట్రవ్యాప్తంగా రెపరెపలాడించింది.

### విజయ విశేషాలు

తాజాగా విడుదలైన ఫలితాల్లో నారాయణ విద్యార్థులు తమ మేధోశక్తితో ప్రతిభను చాటారు.

### జూనియర్ ఎంపీసీ

1. కె. సాయి గౌతమ్ (469/470) – 2643109430
2. ఎ. శ్రీ హర్షిత్ భరద్వాజ్ (468/470) – 2643106113
3. జాషిన్ సెలెనాడానికా (468/470) – 2643105930
4. వి. భువన శ్రీ (468/470) – 2643104420
5. ఎస్. లహరి (468/470) – 2643101733
6. ఎన్. లక్ష్మి శ్రీజ (468/470) – 2643108351
7. బి. లోహిత్ (467/470) – 2643101421
8. టి. గౌతమి (467/470)
9. సిహెచ్. రితిక (467/470)
10. ఐ. జోషిక (467/470) – 2643109401
11. ఎన్. దీప్తి (467/470) – 2643108012
12. కె. జుంటి హనీ (467/470) – 2643101992

### జూనియర్ బై పీసీ

1. పి. సాధన (436/440) – 2643101034
2. బి. ఊర్విష (435/440) – 2643111243
3. బి. హారిక (434/440)–2643104058
4. కె. రుతిక హాసిని (433/440) – 2643110455

### సీనియర్ ఎంపీసీ

1. పాటి వర్షిత్ (994/1000) – 2643201240

అత్యుత్తమ మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడం ద్వారా కళాశాల తన విద్యా ప్రమాణాలను మరోసారి నిరూపించుకుంది.

కళాశాల డీన్ లక్ష్మయ్య చౌదరి ప్రిన్సిపాల్స్

నాగేశ్వరావు రాంబ్రహ్మాచారి పవన్ అధ్యాపక బృందం మాట్లాడుతూ మా విద్యార్థులు సాధించిన ఈ అసాధారణ విజయం మాకెంతో గర్వకారణం.

క్రమశిక్షణతో కూడిన అభ్యాసం నిరంతర పర్యవేక్షణ మా అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం అందించిన నాణ్యమైన బోధన వల్లే ఈ ఘనత సాధ్యమైంది. విద్యార్థుల కఠిన శ్రమకు తల్లిదండ్రుల సహకారం తోడవ్వడం అభినందనీయం. కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా రాబోయే జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో (జేఈఈ నీట్) కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ అద్భుత విజయాన్ని సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను తోడ్పాటు అందించిన అధ్యాపక సిబ్బందిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేసింది.

# కుమురంభీమ్ ఆసిఫాబాద్ సర్కిల్ పరిధిలో నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా: ఎస్ఈ ఉత్తమ్ జాడే

### కొత్తగా ఆరు 33/11 కేవీ సబ్‌స్టేషన్ల మంజూరు

### వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరా...

### బ్రేక్డౌన్స్, ట్రిప్పింగ్స్ గణనీయంగా తగ్గింపు

### ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు

### ఓవర్‌లోడ్ నియంత్రణ

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** కుమురంభీమ్ ఆసిఫాబాద్ సర్కిల్ పరిధిలోని వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా అందిస్తున్నామని కుమురంభీమ్ ఆసిఫాబాద్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే తెలిపారు. వేసవి కాలంలో నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

ఆర్థిక సంవత్సరం 2024 – 2025 తో పోల్చితే 2025–2026 సంవత్సరంలో విద్యుత్ సరఫరా వ్యవస్థలో గణనీయమైన మెరుగుదల కనిపించిందని ఆయన వెల్లడించారు. 11 కేవి బ్రేక్డౌన్స్ 2024–2025 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2025–2026 లో తగ్గినట్లు తెలిపారు.

వినియోగదారులకు అంతరాయాలు లేకుండా విద్యుత్ అందించడం సాధ్యమైందన్నారు. సంవత్సరంలో ఓవర్‌లోడ్ సమస్యలను నివారించేందుకు 751 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, నాలుగు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో పాటు కొత్తగా ఆరు సబ్‌స్టేషన్లు మంజూరు చేశామని తెలిపారు.

లైన్ల నిర్వహణ, జంపర్లను సరిదిద్దడం, వంగిన విద్యుత్ స్తంభాల సవరింపు వంటి చర్యల ద్వారా సరఫరా స్థిరత్వాన్ని పెంచామని చెప్పారు. అవసరమైన చోట ఏబి స్విచ్‌లను అమర్చడం వంటి చర్యలతో విద్యుత్ నాణ్యత మెరుగుపడిందని తెలిపారు.

డిజిటల్ మానిటరింగ్, రియల్ టైమ్ ఫీడర్ మానిటరింగ్ సిస్టం, ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్స్ వంటి ఆధునిక పద్ధతులను అమలు చేయడం ద్వారా సమస్యలను తక్షణమే గుర్తించి పరిష్కరించే విధానాన్ని బలోపేతం చేశామని తెలిపారు. దీనివల్ల వినియోగదారులకు అందించే సేవలపై నమ్మకం పెరిగిందన్నారు. విద్యుత్ శాఖ మరింత నాణ్యమైన



సేవలు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని, ప్రతి ఉద్యోగి బాధ్యతతో పనిచేస్తున్నారని తెలిపారు.

వినియోగదారులు తమ సమస్యలను సమీప సెక్షన్ కార్యాలయం లో తెలియ జేయాలని అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నంబర్ 1912 ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని సూచించారు

# ఆసుపత్రి డాక్టర్ల పనితీరు 'బెస్ట్'

**- నీతి ఆయోగ్ ప్రత్యేక అధికారి ప్రశంస**

**కలెక్టర్‌తో కలిసి తిర్యాణి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన రంజిత్ కుమార్**



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:**
తిర్యాణి మండల పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ హరితతో కలిసి నీతి ఆయోగ్ ప్రత్యేక అధికారి రంజిత్ కుమార్, తిర్యాణి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించారు. ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేసి ప్రత్యేకంగా అభినందించారు.

**ఓపీ, ఐపీ వివరాలు ఆరా..**

తనిఖీ సందర్భంగా అధికారులు ఔట్ పేషంట్, ఇన్ పేషంట్ రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సిబ్బంది వివరాలు, వైద్య సేవల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

**'డెలివరీలు ఆసుపత్రిలోనే' - డాక్టర్లకు ప్రశంస**

మండలంలో గర్భిణులకు డెలివరీలు గ్రామాల్లో జరుగుతున్నాయా లేక ఆసుపత్రిలో జరుగుతున్నాయా అని ప్రత్యేక అధికారి ప్రశ్నించగా, "అన్ని డెలివరీలు ఆసుపత్రిలోనే జరుగుతున్నాయి" అని డాక్టర్లు సమాధానం ఇచ్చారు. దీనిపై సంతృప్తి వ్యక్తం చేసిన రంజిత్ కుమార్, సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహిస్తున్న డాక్టర్ల బృందాన్ని అభినందించారు. "పనితీరు బాగుంది, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హరిత, డి ఎం హెచ్ ఓ సీతారాం ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీటీవో మల్లేష్, డాక్టర్లు కృష్ణ, అక్షయ్, పల్లవి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి

**- కొత్తకోట ఎస్సై శివానంద్ గౌడ్**

**వనపర్తి అక్షిత ప్రతినిధి :**
రోడ్ సేఫ్టీ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని కొత్తకోట ఎస్సై శివానంద్ గౌడ్ అన్నారు. సోమవారం వెయిట్ జిల్లా కొత్తకోట




మున్సిపాలిటీలోని కర్నూల్ రోడ్ వాహనాల దారులకు సెకండ్ ఎస్సై భాస్కర్ నాయుడు, మండలంలోని పాలెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా రోడ్ భద్రత కమిటీలు, ప్రమాదల నివారణ చర్యలపై అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్ భద్రత విషయంలో గ్రామంలో కమిటీ నిర్వహించి వారి ద్వారా సాధ్యమైనంత మట్టుకు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా యువకుల మధ్య జరుగుతున్నాయని తాగుడుకు బానిస అయి, బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని తెలిపారు. గంజాయి, మద్యం, సిగరెట్లు, మత్తుపదార్థాలకు బానిసలై మత్తులో వాహనాలను నడపడం ఆక్సిడెంట్ చేసి ప్రాణాలను తీయడం వంటి సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనానికి సంబందించిన అన్ని పత్రాలు కలిగి ఉండలాని కోరారు. గ్రామంలో అప్పుడప్పుడు రోడ్ ప్రమాదాల పట్ల, మద్యం సేవించి వాహనాలు నడపడం పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరజ సత్యనారాయణ, గ్రామ వార్డు సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సహారా కార్యాలయం ముందు బాధితుల ధర్నా

**ఫిక్స్‌డ్ డిపాజిట్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్**

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:**
మందమర్రి మార్కెట్‌లో సహారా కార్యాలయం ముందు సహారా ఇండియా సంస్థలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన డబ్బులను వెంటనే




చెల్లించాలని కోరుతూ బాధితులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కాలపరిమితి దాటిపోయి నాలుగు నుంచి ఐదు సంవత్సరాలు గడిచినా సహారా యాజమాన్యం డబ్బులు చెల్లించకపోవడంతో నిరసనగా బాధితులు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లే కార్డులు చేతబూని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ, తాము కష్టపడి కూడబెట్టిన డబ్బులను సహారా ఇండియా సంస్థలో ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా పెట్టినప్పటికీ కాలపరిమితి పూర్తయ్యి ఎన్నో సంవత్సరాలు గడిచినా డబ్బులు తిరిగి అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. వెంటనే తమ డిపాజిట్ మొత్తాలను చెల్లించాలని, లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా శాంతియుతంగా నిరసనలు, ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. లక్షలాది మంది సహారా బాధితుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణలు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. అనంతరం మందమర్రి సహారా ఇండియా మేనేజర్‌కు తమ డబ్బులను వెంటనే చెల్లించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్యతో, సహారా బాధితులు సిహెచ్ సంజీవ్, డి రాజమౌళి, రామ్ నరేష్ బాబు, సి హెచ్ సంపత్, ఎస్ మధు, దుర్గం మల్లేశ్వరి, భేరి రమాదేవి, దూత లక్ష్మి, పాషా, అబేదా తదితరులు పాల్గొన్నారు.




## 5 వేల సుపారీ కోసం

# గాంజా గ్యాంగ్ దాడి..

**దాడి కేసులో నిందితుల అరెస్ట్..**

**వరంగల్,అక్షిత బ్యూరో:** నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దాడి కేసును పోలీసులు ఛేదించి నిందితులను అరెస్ట్ చేశారు. గాంధీనగర్‌కు చెందిన సురేష్ (38)పై జరిగిన ఈ దాడి ఘటనలో పలువురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించిన పోలీసులు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏసీపీ శుభం (ఐపీఎస్) ఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా అరెస్ట్ చేసిన నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు.

**నిందితులు:**

ఏ-1) పసునూరి కల్యాణ్,ఏ 2) తాళ్ల పెల్లి రాయిల,సి,సి,ఎల్ భానోతు జగన్ నాయక్,ఏ 4 పల్లపు నరెందేర్ టింకు,ఏ 6) పల్లకొండ జశ్వంత్

**పరారీ లో ఉన్న నిందితులు**

ఏ 5 రాజ్ కుమార్,ఏ7 శివ,ఏ8 పసునూరి సరిత లు కాగా వీరు వద్ద నుండి ఆటో,మొబైల్ ఫోన్స్, కొట్టడానికి ఉపయోగించిన బండరాయిను పోలీసులు స్వాధీన పరుచుకున్నరు.

వరంగల్ ఏ,ఎస్పీ శుభం ఈ సంఘటనలో ప్రతిభ ఘనపరిచిన మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ రమేష్ తో పాటు సిబ్బందిని అభినందించారు.

# మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**
బిందేశ్వర ప్రసాద్ మండల్ కమిషన్ సిఫారసుల మేరకే కేంద్ర విద్యా ఉద్యోగాలలో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలులోకి వచ్చేయని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు అభిప్రాయపడినారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఎస్ డి ఎల్ సి ఈ ప్రాంగణంలో బిపి మండల్ 44వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ భారత దేశంలో 56 శాతం ఉన్న బలహీనవర్గాల సమగ్ర అభివృద్ధి కోసం 1980లోనే బిపి మండల్ దాదాపు 40 సిఫారసులు చేస్తే ఒక్క 27 శాతం రిజర్వేషన్లు తప్ప ఏ ఒక్క సిఫారసుని కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా మండల్ కమిషన్ సిఫారసులు



అమలు చేస్తామని హామీ ఇచ్చే పార్టీలు ఎన్నికల తరువాత మండల్ కమిషన్ సిఫారసులను అటకెక్కిస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వాలు మండల్ కమిషన్ ని తొక్కిపెట్టి బీసీలకు ఎలా అన్యాయం చేశాయో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ని అమలు చేయకుండా బీసీలను మోసం చేస్తుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే మండల్ కమిషన్ సిఫారసులను కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు డా,ఎర్రబొజ్జు రమేష్, డా.పాలడుగుల సురేందర్,విజయ్ శ్రీనివాస్ రాము తదితరులు పాల్గొన్నారు.